# సకాలంలో వేతనాలు చెల్లించాలి

- మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల నిరసన

వేతనాల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

కల్వకుర్తి, ఏప్రిల్ 22 : వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పాత కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు నిరసనకు దిగారు. ప్రతి నెలా 1నుంచి 5వ తేదీ మధ్య చెల్లించే వేతనాలు 22వ తేదీన వచ్చినా ఇప్పటి వరకు ఇవ్వ లేదని కార్మికులు ఆందో ళన వ్యక్తం చేశారు. చిన్న జీతంతో బతికే బతుకులు తమవని, జీతం లేకుంటే పస్తులుండాల్సిన దుస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో పారిశుధ్య పనులకు ఆధిత్య ఏజెన్సీ ఆధ్వర్యంతో పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నా రు. ఇందుకు గానూ ఏజెన్సీకి 5 శాతం కమీషన్ మున్సిపాలిటీ ఇస్తుంది. ఇందులో ప్ర ధాన నిబం ధ ఏమిటంటే.. ఒక వేళ ము న్సిపా లి టీలో పనిచేస్తే కార్మికులకు మున్సిపాలిటీ డబ్బులు సమకూర్చక పో యినా.. మూడు నెలలపాటు క్రమం తప్పకుండా 1వ తేదీన వేతనాలను ఏజెన్సీ సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అంటే మున్సిపాలిటీ నుంచి ఏజెన్సీకి సకాలంలో డబ్బులు అందక పోయినా.. వేతనాలు మాత్రం ఏజెన్సీ చెల్లించాల్సి ఉంటుంది. ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారు. మార్చి నెల వేతనాలు ఏప్రిల్ 5వ తేదీలోగా ఇవాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఇవ్వక పోవడంతో పారిశుధ్య కార్మికులు మండిపడుతూ నిరసన వ్యక్తం చేస్తూ ఆందో ళనకు దిగారు. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌షేక్‌ను వివరణ కోరగా.. మార్చికి సంబంధించిన వేతనాల చెక్కును ఏప్రిల్ 1న ఏజెన్సీకి చెక్కు ఇచ్చామని చెప్పారు. పారిశుధ్య కార్మికులు ఔట్ సోర్సింగ్ ఆధిత్య ఏజెన్సీ కింద పనిచేస్తారని ఇందులో మున్సిపాలిటీకి ఏలాంటి సంబంధం ఉండదని చెప్పారు. ఆధిత్య ఏజెన్సీపై పలు ఆరోప ణలు ఉన్న క్రమంలో ఏజెన్సీని మార్చాలని నిర్ణయించుకున్న క్రమంలో ఏజెన్సీ గుత్తేదారు కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు కమిషనర్ చెప్పారు. చాలా మంది కార్మికులకు సంబం ధించిన పీఎఫ్, ఈఎస్ఐ ఏజెన్సీ నిర్వా హకులు జమచేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయని కమిషనర్ చెప్పారు. జీతాలు జాప్యం చేయడం, కార్మికులకు సంబం ధించిన పీఎఫ్, ఈఎ స్‌లపై విచారణ జరు పుతామని ఆయన తెలిపారు.

# మామిడి రైతులను ఆదుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్ రావు

రంగినేని అభిలాశ్ రావు

కొల్లాపూర్, ఏప్రిల్ 22: కొల్లా పూర్ ప్రాంత మామిడి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్ రావు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండురోజుల పాటు ప్రకృతి వైపరీత్యం వల్ల మామిడి రైతులకు భారీనష్టం వాటిల్లిందన్నారు. ఆ ప్రాంతంలోని నాలుగు మండలాల పరి ధిలోనే 23,78 9,33 ఎకరాలల్లో మామిడి తోటలు సాగువుతున్నాయని ఆయన వెల్లడించారు. 20 25 సంవత్సరంలో మామిడి తోటల సాగు పెరి గిన ప్రభుత్వం అందించే ప్రోత్సా హకం పూర్తిస్థాయిలో తగ్గిపో యిందని ఆరోపించారు. రుణమాఫీ చేయక పోడం, రైతు భరోసాను పూర్తిస్థాయిలో ఇవ్వక పోవడం తో రైతులు దళారుల వద్ద ఎకరాకు రెండు లక్షల వర కు అప్పులు తెచ్చుకొని పంటలు సాగుచేసుకున్నారని వివరించారు. మామిడి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కనీసం పంట నష్టంపై అంచనా వేయలేదన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తోటల వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. సంబం ధిత అధికారులు స్పందించి జరి గిన నష్టంపై అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Md. Hakhani Farooq Ali S/o Abdul Salam, age 30 years, Occ: Private employee R/o Kollapur town, Nagarkurnool Dist. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
An open plot with plot area 188.22 Sq. yards of old H.No.2-19-135 and new H.No.2-19-135/A/1, situated at Jamemazid Rangadas Veedhi, Kollapur town, Nagarkurnool Dist., **bounded by: East:** Open place of Narayana, **West:** Road, **North:** Remaining part of open place of the settler, **South:** 3 feet seri.

**B. GOPAL REDDI,** M.Com., LL.B, Advocate, H.No.38-25, 4th Floor, Sri Bommireddy's Complex, Vallabhnagar, Wanaparthy Town & Dist. Cell:9490007106

## కొనసాగుతున్న సహాయక చర్యలు

అచ్చంపేట, ఏప్రిల్ 22 : దోమల పెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆయా విభాగాలకు చెందిన రెస్క్యూ సిబ్బంది టన్నెల్‌లోకి వెళ్లి లోపల పేరుకు పోయిన మట్టి, బురద, స్టీల్ కటింగ్ పరికరాలు బయటకు పంపిస్తున్నారు. 59రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈనెల 24వ తేదీన ప్రభుత్వం నియమించిన టెక్నికల్ కమిటీ సమా శేంలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి డేంజర్ జోన్‌లో సహాయక చర్యలు ఉండనున్నాయి. ప్రభుత్వ నిర్ణయం ఏమేరకు ఉంటుందో చూడాలి.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వెల్దండ, ఏప్రిల్ 22: సీఎం సహాయనిధి పథకం ఆరోగ్య భద్రతకు భరోసా అని చెర్కూర్ మాజీ సర్పంచ్, మార్కెట్ డైరెక్టర్ రాజశేఖర్ అన్నారు. మండలం చె ర్కూర్‌కు చెందిన నీలం లక్ష్మిదేవి సీఎం సహాయనిధికి ద రఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 20 వేలచెక్కును బాధితురాలికిరాజశేఖర్ అందించారు.

## చెట్టును ఢీకొన్నబైక్ వ్యక్తికి గాయాలు

కోడేరు, ఏప్రిల్ 22: ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మండల శివారులో మంగ ళూరం చోటు చేసుకున్నది. వివరాలిలా.. మండలంలోని పసుపులకు చెందిన చిన్న శేషయ్య పని నిమిత్తం కోడేరుకు బైక్‌పై వెళ్తుండగా.. కుర్వ కర్రెన్న పొలం వద్దకు రాగానే అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నాడు. దీంతో వాహనంపైనుంచి ఎగిరి పడటంతో కుడి కాలుకు గాయాల య్యాయి. గమినించిన గ్రామస్తులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. చికిత్సని మిత్తం నాగర్‌క ర్నూల్‌కు తరలించారు.

## గుండెపోటుతో రైతు మృతి

బల్మూరు, ఏప్రిల్ 22 : గుండెపోటుతో ఓ రైతు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం మేరకు మండలంలోని నార్సయపల్లికి చెందిన దేశ్యనాయక్(42) వ్యవసాయ పొలానికి వెళ్లి ఇంటింటికి వస్తుండగా మంగళవారం గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Devani Raju S/o Devani Veeraiah, age 29 years, Occ: Business, R/o Chukkaipally Village, Kollapur Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
H.No.3-68 part in a plot with plot area 75.73.22 Sq.yards with RCC roof plinth area 319.5 Sq. feet Situated at Ghukkaipally Village, Kollapur Mandal, Nagar kurnool Dist., **bounded by: East:** Open place, **West:** Way, **North:** Seri Sandu & house of Devani Varalaxmi, **South:** House of Devani Vishin.

**B. GOPAL REDDI,** M.Com., LL.B, Advocate, H.No.38-25, 4th Floor, Sri Bommireddy's Complex, Vallabhnagar, Wanaparthy Town & Dist. Cell:9490007106

## అదుపుతప్పి లారీ బోల్తా..

చార కొడ, ఏప్రిల్ 22: లారీ టైర్ డెక్సి విరిగి టైర్ ఊడిపోవడంతో అదుపుతప్పి లారీ బోల్తాపడిన ఘటన మండలంలో కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి మండల సమీపంలో మంగ ళూరం తెల్లవారు జామున చోటుచేసుకున్నది. వివరాలిలా.. జడ్చర్ల మార్కెట్ యార్డులో ధాన్యం లోడ్‌తో మిర్యాల గూడెం వెళ్తుండగా మార్గ మా ధ్యంలో చార కొడ సమీపంలో లారీ అదుపుతప్పి రహదారి పక్కనే బోల్తాపడింది. ఈఘటనలో ఎవ్వరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు. సంఘటన స్థలాన్ని ఎస్సై శంషొద్దీన్ పరి శీంచారు.

## అంగన్‌వాడీ టీచర్ మృతి

చార కొడ, ఏప్రిల్ 22: మండలంలోని జూపల్లిలో అంగ న్వాడీ టీచర్‌గా విధులు నిర్వ హిస్తున్న లక్ష్మమ్మ (48) మంగళవారం తెల్లవారు జామున అనా రోగ్యతంతో మృతి చెందిం ది. విషయం తెలుసుకున్న సీడీపీవో భాగ్యలక్ష్మి, సూపర్ వైజర్ జ్యోతి కుటుంబ సభ్యులకు రూ.20వేలు, వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు రూ. 10వేలు అంద జేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Abdul Shafee Mohammad S/o Abdul Saeed Mohammad, age 46 years, Occ: Business, S/o H.No.8-7/3, Tangapur Colony, Achampet Municipality & Mandal, Nagarkurnool Dist. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
**I)** Plot No.149 with plot area 121 Sq.yards in Sy.No.52/A2, 53/A2, 53/A3 situated at Tangapur limits, Achampet Municipal limits, Nagarkurnool Dist., **bounded by: East:** 25 feet Road, **West:** Plot No.138, **North:** Plot No.150, **South:** Plot No.148.
**II)** Plot No.152 with plot area 121 Sq.yards in Sy.No.52/A2, 53/A2, 53/A3 situated at Tangapur limits, Achampet Municipal limits, Nagarkurnool Dist., **bounded by: East:** 25 feet Road, **West:** Plot No.135, **North:** Plot No.153, **South:** Plot No.151.
**III)** Plot No.167 & 168 with plot area 121 Sq.yards each (242 Sq.yards) in Sy.No. 52/A2, 53/A2, 53/A3 situated at Tangapur limits, Achampet Municipal limits, Nagar kurnool Dist., **bounded by: East:** 25 feet Road, **West:** 25 feet Road, **North:** Plot No.166 & 169, **South:** other's plots.
**IV)** Plot No.247 with plot area 121 Sq.yards in Sy.No.52/A2, 53/A2, 53/A3 situated at Tangapur limits, Achampet Municipal limits, Nagarkurnool Dist., **bounded by: East:** 25 feet Road, **West:** Plot No.232, **North:** Plot No.246, **South:** 25 feet Road.

**B. GOPAL REDDI,** M.Com., LL.B, Advocate, H.No.38-25, 4th Floor, Sri Bommireddy's Complex, Vallabhnagar, Wanaparthy Town & Dist. Cell:9490007106

# నీటి గోస తీర్చండి

- దోమలపెంటలో ఖాళీ బిందెలతో రాస్తారోకో
- న్యూసెన్స్ కేసు నమోదు చేస్తానన్న ఎస్సై

అచ్చం పేట, ఏప్రిల్ 22 : తాగునీటి కోసం తమగోడు చెప్పుకునేందుకు రోడ్డుపైకి వచ్చిన ఆందోళన కాలులపై పోలీసులు రెచ్చిపోతున్నారు. ఆందో ళన విరమించకుంటే న్యూసెన్స్ కేసు నమోదు చేస్తానని ఎస్సై హెచ్చరికలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. అమ్రాబాద్ మండలం దోమల పెంటలో పన్నెండు రోజులుగా నీళ్లు రావడం లేదు. దీంతో గ్రామస్తులు, మహి ళు మంగళవారం శ్రీశైలం– హైదరా బాద్ రహదారిపై ఖాళీ బిందెలు, డ్రమ్ములను రోడ్డుపై ఉంచి రాస్తారోకో నిర్వహించారు. ముందుగా ఇరి గేషన్ కార్యాలయం వద్ద బైఠా యిం చారు. అక్కడ అధికారులెవరూ లేక పోవడంతో చేసేది లేక రోడ్డు పైకి వచ్చి రాస్తా రోకోకు దిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పక్కనే కృష్ణమ్మ పారు తున్నా గత మూడు నెలలుగా తాగేందుకు గుక్కెడునీళ్లు అందించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ద్వారా కోట్ల నిధులు వెచ్చించి ఇతర జిల్లాకు నీళ్లను తరలించుకు పోతున్న పాలకులు పక్కనే ఉన్న దోమల పెంటకు ఎందుకు నీళ్లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పక్కనే కృష్ణానది పారుతున్న మంచినీళ్ల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని మహిళలు మల్లీశ్వరి, గాలేమ్మ, భానుమతి, అలివేలు, మణేమ్మ, పార్వతమ్మ, కల్యాణి, శారద, లింగమ్మ, చిట్టెమ్మ మండిపడ్డారు. ఇలాంటి పాలకులు, ప్రభుత్వాలు ఉన్నందుకు సిగ్గుపడుతున్నామని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సిబ్బందికి ట్యాంకర్లు, నీళ్లు సరఫరా చేస్తూ గ్రామస్తులకు నీళ్లు లేక గొంతెండిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ సిబ్బందితో పాటు గ్రామస్తులకు కూడా నీళ్లు ఇవ్వాలి కదా? ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పది హేనురో జులకోసారి నీళ్లు వదులు తున్నారని అది కూడా ఇంటికి రెండు డ్రమ్ములు మాత్రమే వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు చెప్పినా పట్టిం చుకోవడం లేదని, రోడ్డుపైకి వచ్చి తమ గోడును చెబుతామంటే పోలీసులు వచ్చి న్యూసెన్స్ కేసు నమోదు చేస్తామని భయపెట్టిస్తుంద్రు ఇక తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావ ట్లేదని మహి ళు ఆందో ళన వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఆందో ళకు స్థానిక బీఆర్ఎస్ నేతలు ఎడ్ల శేఖర్, కటకం మహేశ్, మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్ మద్దతు తెలిపారు. కార్య క్రమంలో గ్రామస్తులు సత్యనారాయణ, మల్లి కార్జున్‌రెడ్డి, శరణ్‌జి, నాగమల్లి, ఆహ్మద్, సతీశ్, పాషా, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

దోమలపెంటలో నీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు, మహిళలు

ఆందోళన విరమించాలని సూచిస్తున్న పోలీసులు

### ఆందోళన విరమించకుంటే న్యూసెన్స్ కేసు నమోదు చేస్తా : ఎస్సై వీరమల్లు

దోమలపెంటలో తాగునీటి కోసం తమబాధను చెప్పుకునేందుకు రోడ్డుపైకి వచ్చిన గ్రామస్తులకు ఈగలపెంట ఎస్సై వీరమల్లు అక్కడికి వచ్చారు. రహదారిపై ఆందో ళన చేయడం ఏమిటని వెంటనే విర విమచాలని లేకుంటే న్యూసెన్స్ కేసు నమోదు చేస్తానని హెచ్చరించారు. ప్రజలకు మద్దతుగా ఆందోళనకు వచ్చిన బీఆర్ఎస్ నేతలను టార్గెట్‌గా చేసి హెచ్చరికలు చేశారు. ఇరి గేషన్ కార్యాలయం వద్ద చేసుకోండి. ఇక్కడి నుంచి వెళ్లిపోండి అన్నారు. అధికారుల పైనా ఇక్కడికి పిలిపించాలని కోరినా తనకు సంబంధం లేదని, ఇక్కడికి అధికారు లెందుకు వస్తారని ఎస్సై ఎదురు ప్రశ్నించారు. పదినిమిషాలు అనుమతి ఇవ్వాలని కోరినా ఇవ్వలేదు. అయితే బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తున్నారని పలువురు ఆరోపించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

జైపాల్‌యాదవ్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత శేఖర్‌గౌడ్

చార కొడ, ఏప్రిల్ 22: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులా బీ శ్రేణులు తరలిరావాలని బీఆర్ఎస్ మండల నేత అప్పల శేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం హైదరా బాద్‌లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను చూ సేం దకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, బీఆర్ఎస్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు సుస్థిర పాలన అందిందన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాగర్‌క ర్నూల్ రూరల్, ఏప్రిల్ 22: జిల్లాలోని తెలకపల్లి మండల కేంద్రం మార్కెట్‌యార్డులో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొను గోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం తెలకపల్లి బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వేనేపల్లి రమణరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గగ్గలపల్లిలో ఇంది రా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి ప్రారంభించారు. కా ర్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వేనేపల్లి రమ ణా వు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

వెల్దండ, ఏప్రిల్ 22: మండలంలోని రాచూర్‌కు చెందిన కొమ్ము సింధుర వైద్య విద్యార్థిని మహబూ బ్‌నగర్ ఎస్వీఎస్ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ 4వ సంవత్సరం చదువుతుంది. నిరుపేదకు టుంబానికి చెందిన సింధురకు ప్రతి యోటా రూ.10 వేల చొప్పున విద్యనభ్య సిం చడానికి సాయం చేస్తానని ఇచ్చిన హామీ మేరకు మంగ ళూరం మండలంలోని పోతెపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ, నాయకుడు సంజీవ్‌కుమార్ రూ.10వేలు సింధూర తండ్రి వెంటకయ్యకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, భీమయ్య గౌడ్ శంకర్‌నాయక్, ఆలీ ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

కొల్లాపూర్, ఏప్రిల్ 22: రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేస్తామని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని సోమశిలలో ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొల్లాపూర్ సీనియర్ జర్నలిస్టు మాలే రాజేందర్‌గౌడ్‌ను ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టు రాష్ట్ర నాయకులు మధుగౌడ్ శాలువాతో సన్మానం చేశారు.

# ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేద్దాం

- బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు

అమ్రాబాద్, ఏప్రిల్ 22 : ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని పదర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో చలో వరంగల్ కార్యక్రమానికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని సమావేశాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సభలో పాల్గొని కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, వెంకటయ్య, శంకర్‌మాదిగ, శ్రీను, ముత్యాలు, అశో కెడ్డి, తిరుపతిరెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలకు తరలిరావాలని తెలుపుతున్న నాయకులు

# భూభారతి చట్టంపై నమ్మకం కల్పించాం: ఎంపీ మల్లురవి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

లింగాల, ఏప్రిల్ 22 : రైతులు ఎదుర్కొం టున్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరిం చడానికి ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై ప్రజలకు నమ్మకం కల్గించే విధంగా అధికారులు పని చేయాలని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేధికలో భూభారతి చట్టం 2025పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో భూ సమస్యల పరిష్కరిం చడానికి రైతు లు అనేక ఇబ్బం దులు పడ్డారని వాటిని తొలగించడానికి భూ భారతి చట్టం అమలులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రతి గ్రామాలలో భూభారతి చట్టం గురించి రైతులకు అర్థమయ్యే విధంగా అవగా హన కల్పించాలన్నారు.

**భూభారతితో భూ సమస్య సత్వరమే పరిష్కారం**

భూభారతి చట్టంతో ప్రతి రైతుకు సత్వరమే భూ సమస్య పరిష్కారమ వుతాయని అదనపు కలెక్టర్ అమ రేందర్ అన్నారు. కార్య క్రమంలో తాసీల్దార్ పాండునాయక్, ఎంపీడీవో చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, రాజు, ఇందిరమ్మ, రైతులు పాల్గొన్నారు.

## సమ స్యలు పరి ష్కరిం చాలి

అచ్చంపే టమూ రు, ఏప్రిల్ 22 : జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచే స్తున్న డైలీవైజ్ వర్కర్ల సమ స్య లు పరిష్కరిం చాలి డిమాండ్ చేస్తు మంగళ వారం పట్టణం లోని ఆశ్రమ పాఠ శాల ఎదుట ఆందో ళన కార్యక్ర మాన్ని నిర్వహించి భవి ష్యత్ కార్యచరణను రూపొం దిం చారు. గతంలో కలెక్టర్ గెజిట్ ప్రకారం రూ. 13,250 వేతనం అందించగా ప్రస్తుతం రూ.11,700 అందించా రని ఆవే దన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 64ను రద్దు చేసి తమకు రూ.15,060 అందిం చాలి డిమాండ్ చేశారు. ఈనెల 25న జిల్లా చలో హైద రాబాద్ కార్య క్ర మాన్ని నిర్వహిం చాలని నిర్ణయిం చినట్లు జేఏసీ నాయ కులు తెలి పారు. కార్య క్ర మంలో జిల్లా అధ్య క్షుడు సురేం దర్, ప్రధాన కార్య దర్శి రాంజీ నాయక్, నాయ కులు ఎల్లమ్మ, వసంత్, దామో దర్, అలివే లుమ్మ, లింగమ్మ, బాలకృష్ణ, చెన్నమ్మ, యాదమ్మ, ఏడుకొం డలు, రాంలాల్, చిట్టెమ్మ, పద్మ, సునీత, ఖాజాబీ, జానకి, లక్ష్మి, బాలస్వామి పాల్గొ న్నారు.

ఆశ్రమ పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న డైలీవైజ్ వర్కర్లు

# ఎస్‌పీజే కాలేజ్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం

విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ కే మురళీధర్‌రావు

నాగర్‌క ర్నూల్ రూరల్, ఏప్రిల్ 22: పట్టణంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కాలేజ్ (ఎ న్‌జీ) విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ–2లో(1000కు) డి కల్యాణి–987, బిశాల్‌జెన–987, ఎస్ శ్రీవిద్య–984, జి పల్లవి–983, సన–974, వి గణేశ్–944, ఎస్ అశో కెగౌడ్–929, కే పూజిత–901, బైపీసీ–2లో (1000కు) షరిష్ట ఆఫ్రీన్–919, నాగలక్ష్మి 912, సీఈసీ–2లో (1000కు) జవేరియా తబసుం–891, 900కు మార్కులు 20మంది విద్యార్థులు సాధించారు. ఎంపీసీ–1(470మార్కులకు)ఏ అఖిల–416, ఎన్ జ్యోత్స్న–457, అయేషా సుల్తానా–457.4, టికృష్ణవేణి–455, ఐ కుమార స్వామి 455, బి సింధు–453, ఎం సృజన–452, జి అంజలి–443, బి బాలు 443, ఎండీ అయా న్‌ఖాన్–438, ఎస్ గంగాధర్–429, కే భరత్–426, ఏ లావణ్య–419, ఎస్‌కే అబ్దుల్ మాలిక్–417, ఎం లిఖిత్–410, టి ధరణి–407, బి మాధవి–405– బైపీసీ–1(440కు) ఎన్ నిహారిక–461 మార్కులు సాధించారు. కాలేజ్ మొత్